## హయ్యర్ పెన్షన్ అమలుపై ఆర్టీసీ స్పష్టతనివ్వాలి

- కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి, వేధింపులు ఆపాలి
- ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు

3లో



keratam.in www.digital.keratam.in
# కెరటం
డిజిటల్ విప్లవం
బుధవారం 15, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## వైరాలో పొంగులేటి శీనన్న ప్రభంజనం..
### ఆయన వైపే ముఖ్య నేతల అడుగులు..

- అధికార పార్టీ కౌన్సిలర్ల రాజీనామా
- నేడు పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం



(వైరా-కెరటం న్యూస్ ప్రతినిధి)

వైరా కేంద్రంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన ప్రభంజనం కొనసాగిస్తున్నారు. ఇప్పటికే శీనన్న అనుచరులు పదివేల మందితో నేడు జరుగనున్న సమావేశానికి రప్పిస్తామని శపథం చేసినట్టే ఆత్మీయ సమావేశానికి 24గంటల ముందే పలువురు కీలక నేతలు అధికార బీఆర్ఎస్‌కు, వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు రాములు నాయక్ కు పొంగులేటి వర్గం తీవ్ర షాక్ ఇచ్చింది. గత ఎన్నికల్లో ప్రస్తుతం ఎమ్మెల్యే రాముల నాయక్ ను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండతో గెలిచారన్నది జగమెరిగిన సత్యమే. ఆ తర్వాత జరిగిన పరిణామాలలో పొంగులేటిని ఎమ్మెల్యే రాముల నాయక్ విభేదించారు. ప్రస్తుతం బిఆర్ఎస్ కు దూరంగా ఉంటున్న మాజీ ఎంపీ పొంగులేటి మిగతా 2లో..

### ఇంటింటికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్
## చెక్కులు పంపిణీ

- మోటార్ సైకిల్‌పై స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు అందజేసిన మంత్రి పువ్వాడ అజయ్
- 98మందికి రూ.98 లక్షల విలువైన చెక్కులు అందజేత..

(ఖమ్మం-కెరటం న్యూస్) :

ఇంటింటికీ స్వయంగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మంగళవారం మంత్రి 98-చెక్కులకు రు.98 లక్షలు ఇంటింటికీ మోటార్ సైకిల్‌పై స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. తమ ఇంటికే వచ్చి చెక్కును ఇవ్వడం పట్ల మంత్రి మిగతా 2లో..








### అంబరాన్నంటిన
## సాహితి సంబురం
### ఘనంగా సాహితి 7వ వార్షికోత్సవ వేడుకలు

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

స్థానిక బుర్హాన్ పురంలోని సాహితి జూనియర్ కాలేజి 7వ వార్షికోత్సవం సోమవారం ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ స్వాగతోపన్యాసంతో విద్యాసంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు. రవిబాబు గారు మాట్లాడుతూ విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువుతో పాటు క్రీడలు, మిగతా 2లో..



# వైరాలో పొంగులేటి శీనన్న ప్రభంజనం..

(మొదటిపేజీ తరువాయి..)

శ్రీనివాస్ రెడ్డి వైరా నియోజకవర్గంలో తన అనుచర వర్గంతో కార్యక్రమాలను స్పీడ్ పెంచారు. దీంతో అప్రమత్తమైన బిఆర్ఎస్ అధిష్టానం ఈ నియోజకవర్గంలోనే దాదాపు 20 మంది కీలక నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయినా పొంగులేటి కోసం అధికార పార్టీని సైతం వీడిపోతూ పొంగులేటి వైపే అడుగులు వేస్తున్నారు.

ఏ పార్టీలో చేరనప్పటికీ తన వర్గం నేతగా వైరా ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయాబాయిని పొంగులేటి ప్రకటించారు. సిపిఐ కీలక నేతగా ఉన్న ఆమెను తన శిబిరంలోకి పొంగులేటి చేర్చుకున్నారు. ఇది ఇలా ఉండగా బుధవారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైరాలో నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 24 గంటల ముందే వైరా మున్సిపల్ పాలకవర్గం ఓ కుదుపు కుదిపింది. పలువురు కౌన్సిలర్లు బి. ఆర్. ఎస్. కు రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం సాయంత్రం ప్రకటించారు. వైరా మున్సిపాలిటీ 7 వార్డు కౌన్సిలర్ పణితి ఉషా, 8 వార్డు కౌన్సిలర్ కన్నగంటీ సునీత, 20 వార్డు కౌన్సిలర్ లక్ష్మి బాయ్, బీఆర్ యస్ వైరా పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, పలువురు వార్డు అద్యక్షులు పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇక నుంచి పొంగులేటి వర్గంలో కొనసాగుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ జైపాల్ పొంగులేటి వర్గంగా కొనసాగుతున్న విషయం విధితమే.

## అంబరాన్నంటిన సాహితి సంబురం

(మొదటిపేజీ తరువాయి..)



ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తమములుగా తయారు చేయటానికి లెక్షరర్స్, యాజమాన్యం పాటుపడాలని, సాంకేతిక రంగంలో వస్తున్నా విప్లవత్మాకమైన మార్పులకు అనుగుణముగా అదునాతన పద్దతులను అవలంభించి విద్యా బుద్ధులు నేర్పాలి అని చూచించారు, విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దని మంచి భవిష్యత్ ను ఆగం చేసుకోవద్దని, విద్యార్థులందరు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలనీ, చదువు తో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని, దీక్ష, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, ఒత్తిడి లేని విద్యను అందిచాలని, ఎక్కువ పుస్తకాలను చదవాలని, ఆలోచనలు మంచిగా ఉండాలని, మంచి ఆలోచనలు ఉంటే మంచి భవిష్యత్ ఉంటుంది, ఆలోచనలు ఉన్నంతంగా ఉండాలి, విద్యార్దులు ఎట్టి పరిస్థితిలో కూడా ఆత్మహత్యలకు పాల్పడరాదు అని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిధి చేతులమీదుగా మేమోంటోలను బహుకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కామసాని నాగేశ్వరరావు, సెక్రటరి యరగాని శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ %ఽ% డైరెక్టర్ కొండె వెంకన్న, డైరెక్టర్ నిమ్మకాయల తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.




## ఇంటింటికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

(మొదటిపేజీ తరువాయి..)

పువ్వాడ అజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు..

ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 2,3వ పట్టణంలో మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్ చెక్కులను ఆయా డివిజన్లలోని లబ్ధిదారుల కుటుంబాలకు మంగళవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెక్కులను స్వయంగా మోటార్ సైకిల్ పై వెళ్లి పంపిణీ చేశారు. వాడ వాడ పువ్వాడ కార్యక్ర మంలో భాగంగా తొలి రోజు ఉదయం 2వ టౌన్, మధ్యాహ్నం 3వ టౌన్ నందు మొత్తం 98 చెక్కులను గాను రూ.98లక్షల విలువైన చెక్కులను మోటార్ సైకిల్‌పై ర్యాలీగా వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఆయా లబ్దిదారులకు మంజూరైన రూ.లక్ష చెక్కుతో పాటు చీర, పండ్లు అందజేశారు. దీంతో లబ్దిదారులు తమ వద్దకే మంత్రి పువ్వా డ అజయ్ కుమార్ స్వయంగా చెక్కును ఇవ్వడం పట్ల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ఇంటి అడపిల్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడొద్దు అనే సంకల్పంతో ముఖ్యమంత్రివర్యులు నిర్ణయం తీసుకుని నిరంతరాయంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి సంక్షోభం వచ్చిన నేటి వరకు సంక్షేమ పథకాలు ఎక్కడ ఆగకుండా ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా పథకాలు వచ్చేలా చేస్తున్నారని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు దేశంలోనే ఎక్కడ లేవని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఆదర్శమని మంత్రి అన్నారు. మంత్రి వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డోరెపల్లి శ్వేత, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# హయ్యర్ పెన్షన్ అమలుపై ఆర్టీసీ యాజమాన్యం స్పష్టతనివ్వాలి

**ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ - బస్సుల కొనుగోలు కోసం ఆర్థిక సహకారం విషయంలో ప్రభుత్వం స్పందించాలి.**
**కార్మికుల పై పెంచిన పని భారాన్ని తగ్గించాలి, వేధింపులు ఆపాలి.**
**ఆర్టీసీల రక్షణ కోసం దేశవ్యాప్త ఆర్టీసీల పరిరక్షణ వారాన్ని జయప్రదం చేయండి.**
**తెలంగాణ ఆర్టీసీ పరిరక్షణ కోసం అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి**
**ఎస్ డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు**









**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఆర్టీసీ కార్మికులకు హయ్యర్ పెన్షన్ విషయంలో,ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ కు ఆర్టీసీ కార్మికులు ఎంత చెల్లించాలి ,కార్మికులకు వచ్చే పెన్షన్ ఎంత అనే విషయంలో ఆర్టీసీ యాజమాన్యం స్పష్టత నివ్వాలని తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటీయు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

మంగళవారం ఉదయం ఖమ్మంలోని మంచికంటి సమావేశ మందిరంలో బాణాల రాంబాబు అధ్యక్షతన ఏర్పాటైన రీజినల్ జనరల్ బాడీ సమావేశంలో వజ్రాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ,ఆర్టీసీ కార్మికులకు అమలు చేయవలసిన రెండు వేతన సవరణలు,స్క్రాప్ బస్సులో స్థానంలో కొత్త బస్సులు కొనడానికి సహకారం విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సహకరించాలని కోరారు. యాజమాన్యం పెంచిన కిలోమీటర్లు, పనిభారాలు తగ్గించాలని, కార్మికులపై వేధింపులు ఆపాలని ,ప్రయాణికుల అవసరాల మేరకు బస్సుల సంఖ్యను పెంచాలని,అన్ని రూట్లలో బస్సులు నడపాలని కోరారు.తెలంగాణ ఆర్టీసీ రక్షణ కోసం ఆర్టీసీ లోని కార్మిక సంఘాలన్నీ సమైక్య పోరాటానికి సిద్ధం కావాలని,కేంద్ర ప్రభుత్వ రవాణా విధానం మూలంగా ఆర్టీసీలు నష్టాల పాలవుతున్నాయని అందువల్ల దేశవ్యాప్తంగా ఆర్టీసీల రక్షణ కోసం జరుగుతున్న ఆందోళనలో భాగంగా మార్చి నెల 12 నుండి 19వ తేదీ వరకు జరిగే ఆర్టీసీ పరిరక్షణ వారాన్ని జయప్రదం చేయాలని ఆర్టీసీ కార్మికులకు పిలుపునిచ్చారు.ఖమ్మం రీజయన్ లో సర్వీసులు పెంచడం ద్వారా ఖమ్మం రీజియన్ నుండి ఇతర రీజియన్ లకు బదిలీపై వెళ్ళిన డ్రైవర్లు,కండక్టర్లు అందరినీ తిరిగి ఖమ్మం రీజియన్ కు రప్పిం చాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్త రవాణా రంగ కార్మికుల పని పరిస్థితులు, ఆర్టీసీల పరిస్థితులు అనే అంశ ంపై జాతీయ స్థాయి సమావేశాన్ని హైదరా బాదులో నిర్వహించడం కోసం సహకరిం చిన ఆర్టీసీ కార్మికులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

సమావేశంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న భారత కార్మిక సంఘాల కేంద్రం(సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ,సంక్లిష్టమైన రాజకీయ పరిస్థితులు ఉన్నాయని,రాబోయేది ఎన్నికల కాలమని,ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడం,రావలసిన వేతన సవరణలు, పని పరిస్థితులను మెరుగుపరాల్సిన బాధ్యత ప్రభుత్వానికి తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులతో, పెరిగిన పని భారాలతో ఇబ్బంది పడుతున్న కార్మికుల్ని వెతుక్కుంటూ నాయకులు వచ్చే కాలం వస్తుందని,అప్పటివరకు కార్మిక వర్గానికి ఆర్టీసీ నాయకత్వం ధైర్యం చెప్పాలన్నారు.పోరాటాల జిల్లా ఖమ్మం రీజియన్ లో స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగ మూర్తి ప్రసంగిస్తూ,ఆందోళన, అశాంతితో ఉన్న కార్మికులకు భరోసా ఇవ్వాలని వారికి అండగా ఉండాలని రాష్ట్ర జెఎసి పిలుపుల్ని ఖమ్మం రీజయన్లో సంఘాల సమన్వయంతో మరింత జయప్రదం చేయాలని సూచించారు.

సమావేశంలో పాల్గొన్న రీజనల్ లోని ఆరు డిపోల కార్యదర్శిలు డిపోలలో పని పరిస్థితులు తెలియజేస్తూ పెరిగిన పని భారాలతో కార్మికులు తీవ్రమైన ఆందోళన, అసంతృప్తితో ఉన్నారని సమావేశం దృష్టికి తెచ్చారు.యాజమాన్యం నియమించిన సంక్షేమ మండళ్ళు కార్మిక సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవని అన్నారు. ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ ప్రసంగిస్తూ డిపో కమిటీలన్నీ సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలని కార్మిక వర్గానికి అండగా ఉండాలని సూచించారు

ఖమ్మం డిపో కార్యదర్శి గుండు మాధవరావు సంతాప తీర్మానం పెట్టగా మౌనం పాటించి మృతులకు నివాళులర్పించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, రీజియన్ కోశాధికారి ఎస్.కే.పర్వీన్, ప్రచార కార్యదర్శి తోకల బాబు,నాయకులు వేము జాకబ్, కుడుదల వెంకన్న,చింతలచెరువు వెంకట కృష్ణారెడ్డి,కూరపాటి రామారావు, భూక్యా బాలకృష్ణ,మహిళా కన్వీనింగ్ కమిటీ నాయకులు ఎస్.రమాదేవి, డి.సరిత,కె.పద్మ, బుగ్గవీటి లింగమూర్తి, గుర్రం రామారావు, షేక్ నసీరుద్దీన్, పగిళ్లపల్లి నరసింహారావు, సిరిపురపు సీతారామయ్య పాల్గొన్నారు.

## అండగా ఉంటానని భరోసా నిచ్చిన కమల్ రాజ్

**చింతకాని, కెరటం న్యూస్**



చింతకాని మండలం సీతంపేట వాస్తవ్యులు శానం స్వామిదాసు గారు గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ లో చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులకు ఫోన్ కాల్ చేసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, స్వామిదాసు గారు సంపూర్ణ ఆరోగ్యం తో రావాలని అప్పటి వరకు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా నిచ్చిన ఖమ్మం జడ్పీ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజ్ గారు.

## ఖమ్మం నియోజకవర్గం లో 2023 క్యాలెండర్ ఆవిష్కరించిన నేత మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిధ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ లు ఎర్పాటు చేశారు ఇందులో కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్ప తనము మరియు అనాడు కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నపుడు అందించిన సంక్షేమ పథకాలు మరియు జావిద్ నియోజవర్గం లో చేసిన కార్యక్రమాలను ఈ క్యాలెండర్ లో పొందుపరిచారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారులను అభినందించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



మహారాష్ట్ర జిల్లాలో జరిగిన 28వ ఈఏఆర్ ఓ- ఏషియా డబ్ల్యూఎఫ్ ఎస్ సీ ఓ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో జూనియర్ లెవెల్ లో ఖమ్మం నగరం మోంట్ ఫోర్ట్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న చిట్టా తపస్వి ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మరియు బ్రౌన్ మెడల్ సాధించారు. నరేష్ కరాటే అకాడెమీలో శిక్షణ పొందుతున్న తపస్వి అత్యుత్తమ ప్రతిభ కానబర్చడం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అభినందించారు. నరేష్ కరాటే అకాడమీ మాస్టర్ నరేష్ ను మంత్రి పువ్వాడ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కరాటేలో గోల్డ్, బ్రౌన్, సిల్వర్, వివిధ మెడల్స్ సాధించిన నవ్య, నందిత, సాత్విక్ ,బషీద్ విశ్వక్ తేజ, కళ్యాణ్, భాను, రాకేష్, యశ్వంత్, సందీప్, రఘురాం, జ్ఞాన శ్రీ, అక్షర, అఖిల్ వివిధ విభాగాల్లో మెడల్స్ సాధించిన వారిని అభినందించారు.

## సమతను పరామర్శించిన ఐక్యవేదిక నాయకులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

దేవాదాయ శాఖలో ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సమతను అనేక విధాలుగా చాలా కాలం నుండి తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురి చేస్తూ, ఆమె ఆత్మహత్యా ప్రయత్నానికి కారకులైన బెల్లం వేణు ని వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ పెట్టి అరెస్టు చేయాలని ఐక్యవేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకవేళ అరెస్టు చేయకుంటే దశలవారీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పరామర్శించే సమయంలో తీవ్ర ఉద్వేగానికి లోనై తన బాధను వ్యక్తపరిచారు. ఈ తరహా దాడులు పునరావృత్తం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే నని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్స్ బానోత్ బద్రు నాయక్, లిక్కి కృష్ణారావు యాదవ్, ఆర్పిఐ నాయకులు సంజీవరావు, మాల మహానాడు నాయకుడు దాసరి శ్రీనివాస్, కాకుమాని రామారావు, ఐక్యవేదిక నాయకులు ఎస్.కె నజీమా, దొడ్డ శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్, రవీందర్ నాయక్, ఉపేంద్ర నాయక్, రమ్య, పింగిలి రమ్య, గుండెపోగు అఖిల్, రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత

### ఐజెయుతో అనుబంధం విడదీయలేనిది.
### డైరీ ఆవిష్కరణలో మంత్రి పువ్వాడ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన తెలిపారు. మంగళవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) 2023 డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐజెయుతో అనుబంధం విడదీయలేనిదన్నారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐజెయు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఐజెయు అధ్యక్షులుగా ఉన్న కె. శ్రీనివాసరెడ్డితో మా కుటుంబానికి ముఖ్యంగా మా నాన్న పువ్వాడ నాగేశ్వరరావుకు మంచి అనుబంధం ఉందని వారిద్దరు ఉద్యమ సహచరులని అజయ్ కుమార్ తెలిపారు. డైరీ రూపొందించడం నిజంగా అభినందనీయమని వరుసగా గడచిన ఎనిమిదేళ్లుగా డైరీ తీస్తున్న ఖమ్మంజిల్లా కమిటీకి మంత్రి అభినందనలు తెలిపారు. ఆవిష్కరణ సభలో బజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి అజయ కుమార్కు సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సుమారు ఆరు దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఐజెయు కృషి చేస్తుందని రాంనారాయణ తెలిపారు. డైరీకి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆవిష్కరణ సభలో మేయర్ పునుకొల్లు నీరజ, ఎఎంసి ఛైర్మన్ దోరేపల్లి శ్వేత, ఆర్టిసి విద్యా సంస్థల ఛైర్మన్ ఆర్టిసి కృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, కోశాధికారి శివ, రాష్ట్ర నాయకులు సర్వనేని వెంకట్రావు, మాటేటి వేణుగోపాల్, సామినేని కృష్ణ మురారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెసక్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, ఆక్రిడేషన్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, మీడియా ప్రతినిధులు మోహినుద్దీన్, సాగర్, వాసు, సత్యనారాయణ, తాళ్లూరి మురళి, జనార్ధనాచారి, బసవేశ్వరరావు, ఉపేందర్, తాతా శ్రీనివాసరావు, ఏలూరి వేణుగోపాల్, చిన్నా, జాకీర్, సుధాకర్, మేడి రమేష్, కనటం శ్రీనివాస్, ఆంజనేయులు, మధులత, శీలం శ్రీనివాస్, గోపాలరావు, వెంకట్, అయ్యప్ప పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

### నిమ్మల రమాదేవి ఆత్మహత్యకు కారణమైన శ్రీ చైతన్య యాజమాన్యంపై రాష్ట ప్రభుత్వం

# క్రిమినల్ కేసులు పెట్టాలి





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రాక్టికల్స్ పేరుతో ఫీజు మొత్తం కడితేనే హాల్ టికెట్స్ ఇస్తామని విద్యార్థులను మరి తల్లిదండ్రులను భయాందోళన గురి చేస్తున్న శ్రీ చైతన్య, నారాయణ , ఎస్. అర్ ప్రైవేట్ కాలేజీ గుర్తింపు రద్దు చేయాలని పి. డి. ఎస్. యూ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డీఐఈఓ డి.ఐ.ఈ . ఓ ఆఫీస్ ముట్టడి చేసి డీఐఈఓ రవి బాబు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా పి. డి. ఎస్. యూ ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ... రాష్టంలో ఇంటర్మీడియట్ విద్య వ్యాపారానికి చిరునామాగా శ్రీ చైతన్య,నారాయణ ఎస్.అర్ ప్రైవేట్ జూనియర్ కాలేజీలు చిరునామాగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దానికి నిదర్శనమే మొన్న ఖమ్మం నగరంలో చైతన్య నిన్న హైదరాబాద్ పీర్జాదిగూడ శ్రీచైతన్య జూనియర్ కాలేజ్ లో విద్యార్థి నిమ్మల రమాదేవి పై ఫీజుల పేరుతో యాజమాన్యం పెడుతున్న ఒత్తిడినీ తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారాని ఎద్దువ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత ఖమ్మం జిల్లాలోని ప్రైవేటు కాలేజీలు విచ్చలవిడిగా ఫీజులను దండుకుంతున్నారని ఆవేదన వ్యకతం చేశారు... విద్యార్థులపై మానసికమైన హింసను పెడుతు ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థులకు పదేపదే పరీక్షలు నిర్వహిస్తు, వారిని శారీరక, మానసిక హింసకు గురి చేస్తు ఈ ఒత్తిడిని తట్టుకోలేక ఇప్పటికే అనేకమంది. విద్యార్థులు చనిపోయారు. నేడు రమాదేవి వీరి ఆగడాలను తట్టుకోక చనిపోవడం చాలా బాధాకరమైనది. విద్యార్థుల హక్కులను హరిస్తూ వారి చావులకు కారణమవుతున్న శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. యాజమన్యం ను వెంటనే అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. చోద్యం చూస్తున్న జిల్లా ఇంటర్ మీడియట్ బోర్డ్ అధికారులపై జిల్లా కలెక్టర్, మరియు జిల్లా మినిస్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి. ఎస్. యూ ఖమ్మం నగర కార్యదర్శి, కరుణ్, నాయకులు సాయి, రాము, గణేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురలో ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించాలి

### ప్రతిపక్షాలపై దాడులు ఆపాలని ప్రజాస్వామ్య వాదుల డిమాండ్
### బీజేపీ హింసాత్మక చర్యలను ఖండించాలని కోరుతూ సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సదస్సు

**ఖమ్మం కెరటం న్యూస్ ప్రతినిధి**



త్రిపురలో ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛగా జరిగే పరిస్థితులు కల్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన మంచికంటి మీటింగ్ హాల్ లో మంగళవారం నిర్వహించిన సదస్సులో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రతిపక్షాలపై బీజేపీ హింసాత్మక చర్యలను ఖండించారు. ప్రతిపక్షాల మద్దతుదారులే లక్ష్యంగా అధికార బీజేపీ హింస, బెదిరింపులకు పాల్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం జరిగే ఎన్నికలలో సీపీఐ (ఎం), కాంగ్రెస్ కూటమిగా పోటీ చేస్తున్నాయని ఈ ఎన్నికల్లో త్రిపుర నౌదాన్ పార్టీతో జత కట్టిన బీజేపీ అరాచకాలకు పాల్పడుతుందన్నారు. ఈ మేరకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సోమవారం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిందని తెలిపారు. త్రిపుర ఓటర్లలో అత్యధిక మంది స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి లేదని ఈసీకి దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఇటీవల త్రిపురకు పెద్ద సంఖ్యలో మోటార్ సైకిళ్లు దిగుమతి అయ్యాయని, వీటిపై అధికార బీజేపీకి చెందిన గూండాలు ప్రయాణిస్తూ గ్రామా ల్లో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఈసీ దృష్టికి తీసుకొచ్చారు. వామపక్షాలకు బలమున్న ప్రాంత్రాల్లో, గ్రామాల్లో పర్యటిస్తూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఈసీకి విన్న వించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి, బెదిరి ంచడానికి అనేక ప్రయత్నాలు జరుగుతు న్నాయ ని తెలిపారు. బీజేపీకి అనుకూలంగా లేనివారి దుకాణాలు, చేపల చెరువులను ధ్వంసం చేశారని చెప్పారు. సీపీఐ (ఎం) కార్యాలయాలను ధ్వంసం చేశారని చెప్పారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి, లెనిన్ విగ్రహాలను సైతం కూల్చివేశారన్నారు. ఇటు వంటి పరిస్థితులలో త్రిపుర రాష్ట్రంలో ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతాయా? అని ప్రశ్నించారు. పెద్ద సంఖ్యలో గ్యాంగులుగా ఏర్పడ్డ కొంతమంది బీజేపీ కోసం పనిచేస్తున్నారన్నారు. ప్రతిపక్షాల వైపు ఉంటారనే వారిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రముఖ డాక్టర్ యలమంచలి రవీంద్రనాథ్ తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛాయు తంగా ఓటేసే పరిస్థితి అక్కడ లేదన్నారు. దీనిని వెంటనే ఆపాలని కోరారు. బీజేపీ ఓటమి ఖాయమని దాదాపు నిర్ధారణ కావడంతో జీర్ణించుకోలేక దాడులకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. త్రిపురలోని పెద్ద పెద్ద రోడ్లపైన్నే కాదు, అంతర్గత రోడ్లపైన మోటార్ సైకిళ్ల ర్యాలీలపై నియంత్రణలు విధించాలని ప్రముఖ వక్త ఐవీ రమణారావు పేర్కొన్నారు. ఓటర్లలో విశ్వాసాన్ని నింపాల్సిన బాధ్యత ఈసీపై ఉందని తెలిపారు. స్వేచ్ఛగా, శాంతియుతంగా ఎన్నికలు జరిగేట్టు చర్యలు చేపడతామని కేంద్ర ఎన్నికల సంఘం సీపీఐ(ఎం) బృందానికి హామీ ఇచ్చిన నేపథ్యంలో దానిని నిలుపుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. సమావేశంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు పాల్గొన్నారు.

## సీతారామ ఆలయంలో వార్షికోత్సవ పూజలు

**కూసుమంచి, కెరటం న్యూస్**



శ్రీ సీతారామ ఆలయంలో స్వామి వారి అభిషేకంఘనంగా నిర్వహించారు. గురువాయి గూడెం గ్రామంలో మంగళవారం దేవాలయం 5వార్షికోత్సవ సందర్భంగా బాలాజీ ,శ్రీనివాసాచార్యులు, అప్పలా చార్యులు అర్చకుల మంత్రో చ్చారణతో 11 మంది దంపతులు పీటలమీద కూర్చోగా కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలో కూరపాటి విజయలక్ష్మి బృందం వారిచే స్వామి వారి సంకీర్తన కార్యక్రంలో చేపట్టి భక్తజన శ్రోతలను ఉర్రూతూగించాయి మొదటగా గ్రామంలో ఆడపడుచుల చే జలభిందలతో మంగళవాయిద్యాలు, డీజే సౌండ్ సిస్టం పాటల కోలాహలంతో వందలాది మంది మహిళలు ఊరేగింపు నిర్వహించి,ఎకనాభిశిలా బొడ్రాయి కి జలాభిషేకం చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం రమా,ఎంపీటీసీ భానోత్ సుజాతా,మాజీ సర్పంచులు భానోత్ భిక్షం,బోలెంపల్లి రమా సారాబడ్ల నారాయణరెడ్డి,గ్రామపెద్దలు బోల్లెంపల్లి వీరారెడ్డి, సారాబుడ్ల వెంకటరెడ్డి,బొల్లెంపల్లి సుధాకర్ రెడ్డి,నాగిరెడ్డి రమేష్ రెడ్డి,కుంభం కిరణ్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న లింగాల కమల్ రాజు

**చింతకాని, కెరటం న్యూస్**



చింతకాని మండలంలోని లచ్చగూడెం గ్రామంలో మంగళవారం నాడు జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు గారు పాల్గొన్నారు ముందుగా గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని గ్రామ సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు అదేవిధంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయనతో పాటుగా పలువురు ప్రజాప్రతినిధులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ముగింపు

**పోలీస్ బందోబస్తు నడుమ గరిగల ఆఖరి ఊరేగింపు**

**వేలాదిగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు.**

**విశేషంగా ఆకట్టుకున్న విచిత్ర వేషధారణలు గిరిజన కొమ్ముడోలు నృత్యాలు.**



**కెరటం న్యూస్ ఫిబ్రవరి 14 దుమ్ముగూడెం :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం గ్రామంలో వెలిసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ( గ్రామ దేవత) 22వ జాతర మహోత్సవములు చివరి రోజైన మంగళవారం వైభవ ఘనంగా ముగిశాయి జాతర చివరి రోజు కావడంతో వేలాది మది భక్తులు హాజరు కావడంతో దుమ్ముగూడెం గ్రామం ఏ వీధి ఏ సందు చూసిన భక్తులతో కీటకటలాడింది ఆఖరి రోజు ఉదయం అలంకరణ వెంకటాపురం గ్రామానికి చెందిన బాచినేని రాజేశ్వరి వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి అభిషేకములు పుష్పాలంకరణ పూజలతో ప్రారంభం కాగా గ్రామ పొలిమేరలో (లాకుల వద్ద ) ఉన్న ముత్యాలమ్మ చెట్టు వద్ద వేలాదిమంది భక్తులు అమ్మ మము దీవించమ్మా మా మా కోరికలు నెరవేర్చమ్మా అంటూ మొక్కలు చెల్లించుకున్నారు ముత్యాలమ్మ ఆలయం వద్దగల అమ్మవారి జన్మస్థానం చెట్టు వద్ద అమ్మవారికి కోరికలు తెలుపుతూ నెరవేరాలని వేడుకుంటూ వందలాదిమంది భక్తులు ముడుపులు కట్టారు జాతరలో ముగింపు రోజు ప్రధాన ఘట్టమైన గరగల ఊరేగింపు కార్యక్రమం అమ్మవారి గుడి ముందు గల ధ్వజ స్తంభానికి గల గంటలు మోగినానంతరం గరగలు గ్రామవీధుల్లో వైరేగింపు గెలవలసి ఉండగా గంటల మోగడం కొంత ఆలస్యం అవ్వడంతో



గరగల ఊరేగింపు కొంత ఆలస్యంగా ప్రారంభమైంది పోలీస్ బందోబస్తు రోపు పార్టీతో నేల తాళాలతో డప్పు వాయిద్యాలతో పూనకాలతో జాతరలు ఆఖరి గరగల ఊరేగింపు అత్యంత నిష్టగా జరిగింది మరోపక్క ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన గిరిజన కుమ్ముడోలు నృత్యాలు విచిత్ర వేషధారణలు కాళీమాత వేషధారణ కింగ్ కాంగ్ వేషధారణ రాక్షస వేషధారణ కోలాటం భక్తులను విశేషంగా ఆకర్షించగా డప్పు వాద్యాలు డిజేల సౌండ్ లతో ఆ ప్రాంతం సందడి సందడిగా మారింది ప్రత్యేక బాణాసంచే కాల్చడంతో వివిధ ఆకృతులలో బాణా సంచాలు మిరిమిట్ల గొలిపాయి పలువురు భక్తులు ఇచ్చిన విరాళాలతో జాతరకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఉచిత భోజన సౌకర్యాలు కల్పించగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దుమ్ముగూడెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశారు ఇదిలా ఉండగా దుమ్ముగూడెం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన అనేక బ్యాచుల పూర్వ విద్యార్థులు ఈ జాతర సందర్భంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి ఒకరినొకరు పలకరించుకొని తమ గత స్మృతులను పంచుకున్నారు ఆ ముత్యాలమ్మ దయవల్ల ప్రతి రెండు సంవత్సరాలలో ఈ జాతర రూపంలో ఇలా కలవగళుతున్నామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యేలు కుంజ సత్యవతి పాయం వెంకటేశ్వర్లు భద్రాచలం ఆర్డిఓ రత్న కళ్యాణి లు.

దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవములు భాగంగా ఆఖరి రోజైన మంగళవారం నాడు భద్రాచలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కుంజా సత్యావతి పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భద్రాచలం ఆర్డీవో రత్న కళ్యాణి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి సాదరంగా స్వాగతం పలకగా అమ్మవారిని దర్శించుకున్న వారు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు ఈ ప్రాంత ప్రజలను అమ్మవారు అన్నివేళలా చల్లగా చూడాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు .



# నేడు వైరా నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం,కెరటం న్యూస్**
వైరా నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 15న బుధవారం వైరా పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ సమీప మైదానంలో జరగనుంది. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సమ్మేళనానికి వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దయాకర్ రెడ్డి కోరారు.

# దుమ్ముగూడెం ముత్యాలమ్మ అమ్మ వారి 22 వజాతర మహోత్సవం



**వేడుకలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 14 దుమ్ముగూడెం:**
దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవములు ఆఖరి రోజు మంగళవారం నాడు దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మండలం మరింత అభివృద్ధి చెందాలని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని ప్రార్థించారు ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నే. సత్యనారాయణమూర్తి కణితి రాముడు జడ్పిటిసి.తెల్లం సీతమ్మ .పార్టీ అధికార ప్రతినిధి.జానిపాషా తునికి కామేష్ కెల్లా శేఖర్ నడి కుడి ఎంపీటీసీ సోడే తిరుపతిరావు దామెర్ల శ్రీనివాసరావు కొమ్ము రంజిత్ కుమార్ గంగోలు ఉపసర్పంచ్ దన్నిన అప్పారావు రేగుబల్లి ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ పార్టీ నాయకులు పోడియం సుబ్బారావు అయ్యపురెడ్డి శ్రీధర్ పరికపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్ వాచ్మెన్లకు లేబర్ చట్టం ప్రకారం జీతాల సాధన కోసం జీఓ కాపిల అందజేత

**కెరటం న్యూస్ ఖమ్మం ఫిబ్రవరి 14**
అపార్ట్మెంట్ వాచ్మెన్లకు లేబర్ చట్టం ప్రకారం జీతాలివ్వాలని కోరుతూ ఇటీవల సమైక్య రజక సంఘం అనుబంధ అపార్ట్మెంట్ల వాచ్మెన్ ల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ ను కలసి వినతిపత్రం అందజేశారు. దీనికి కొనసాగింపుగా కలెక్టర్ కార్యాలయం లేబర్ ఆఫీసర్ నుండి సంఘ నాయకులకు ఫోన్ చేసి ఆఫీస్ కు మంగళవారం రోజు రావాలని పిలుపు రావడంతో మాజీ కౌన్సిలర్, సమైక్య రజక సంఘం సీనియర్ నాయకులు జక్కుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో లేబర్ ఆఫీస్ ఉద్యోగులను కలిశారు. ఈ సందర్భంగా కార్మిక చట్టం ప్రకారం జీతాలు ఇచ్చేందుకు జీవో కాపిలను నాయకులకు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అపార్ట్మెంట్ ల వాచ్మెన్ల సంఘం గౌరవ అధ్యక్షులు తెనాలి వీరబాబు, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పగిడిపల్లి సంపత్, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి తెనాలి నరసింహా రావు, టూ టౌన్ అధ్యక్షులు మాచార్ల యాలాద్రి, కార్యదర్శి వల్లంకొండ రామారావు, సభ్యులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మంచి దృక్పదమే విజయానికి సోపానం

**: జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు**

**ఖమ్మం,కెరటం న్యూస్**
మంచి దృక్పథంతో ఏదైనా పనిని ప్రారంభిస్తే విజయం ఖచ్చితంగా వరిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైన సందర్భంగా న్యాయమూర్తి మంగళవారం న్యాయ సేవాసదన్ లో విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అభినందించటం వలన పని చేసిన వారు ఇంకా ఎక్కువ కష్టపడతారని పని చేయని వారు స్ఫూర్తి పొందుతారని ఆయన అన్నారు. అటెండర్ నుంచి అధికారి వరకు ప్రతి ఒక్కరూ చేసిన కృషి ఫలితం గానే అధిక సంఖ్యలో కేసులను



పరిష్కరించినట్లు ఆయన అన్నారు. అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్. డానీ రూత్ మాట్లాడుతూ జిల్లా న్యాయమూర్తి దిశా నిర్దేశనం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు.

-న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో 153 సివిల్ కేసులు పరిష్కారం అవటం ఆనందదాయకం అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు మాట్లాడుతూ ఇకముందు కూడా లోక్ అదాలత్లవిజయానికి న్యాయవాదుల నుంచి సహకారం ఉంటుందన్నారు... అనంతరం జిల్లా ప్రధా న న్యాయమూర్తి ఇతర న్యాయమూర్తులను, పోలీసు అధికారులను, న్యాయవాదులను భీమా కంపెనీ అధికారులను న్యాయశాఖ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు డి. రాంప్రసాదరావు, ఎం అర్చనా కుమారి, వి, అపర్ణ, -ఎన్ అమరావతి, కే ఆషారాణి ఎన్ శాంతి సోని, ఆర్ ఆశాలత న్యాయవాదులు ఎం నిరంజన్ రెడ్డి, బి -గంగాధర్, ఆర్ హరి ప్రసాద్, జి హరేందర్ రెడ్డి, కె రామారావు, వీరేందర్ జసీతారామారావు, ఎస్ రాంబాబు భీమా కంపెనీ అధికారులు కే సంధ్య, ఈ మహేష్, వార్తా పత్రికలకు సంబంధించిన లీగల్ కంట్రిబ్యూటర్లు జిల్లా కోర్టు పరిపాలనాధికారి సూర్యనారాయణ నాజర్ కె రాజే శ్యాం, సాంకేతికాధికారి ఓంకార్ పాల్గొన్నారు.